
# యోగ జీవన తరంగిణి

March 2021 ISSUE 2 VOL 3


## 120th Birthday Celebration Sri Ramananda Paramahamsa



శ్రీ శ్రీ శ్రీ స్వామి రామానంద పరమహంస

**MARCH EVENTS -మార్చ్ విశేషాలు**

March 3 to March సమాధి సప్తాహం – Samadhi Saptaham

March 18 – Bangalore Satsang కార్యకర్త: శ్రీ రవికాంత్/Organizer: Sri Ravikanth

March 31 – శ్రీ స్వామి రామానందుల వారి 120 వ జయంతి /Sri Swamy Ramananda 120th Birthday Celebrations

**MARCH 3 to MARCH 9**

**సమాధి సప్తాహం/Samadhi Saptaham**

అఖండ ప్రాణాయామం

బుధవారం 3 నుండి మంగళవారం 9 వరకు.

**మార్చ్ 9th కార్యక్రమం:**

9:30 am : గురు పూజ

11am – 1pm: అనుగ్రహ భాషణం:

6pm -7pm: సామూహిక ప్రాణాయామం

7pm : సద్గురు హారతి

Akhanda pranayama starts Wednesday 3rd till Tuesday 9th

March 9th PROGRAM:

9:30 am: Guru Puja

11am – 1pm :Anugraha Bhashanam:

6-7 pm Samuhika Pranayamam

7pm: Harati

**బెంగుళూరు వాస్తవ్యులకు శుభవార్త: GOOD NEWS FOR BANGLORE RESIDENTS**

**March 18 – Satsang with Swamy Antarmukhananda/స్వామి అంతర్ముఖనందుల వారి తో సత్సంగం**

**అందరూ ఆహ్వానితులే**

**ALL ARE INVITED**

ఫోన్: 91 94926 19215

**March 31 – శ్రీ స్వామి రామానందుల వారి 120 వ జయంతి /Sri Swamy Ramananda 120 th Birthday Celebrations**

**కార్యక్రమం:/ PROGRAM:**

**9:30am: గురు పూజ/ Guru Puja**

**11am : అనుగ్రహ భాషణం/ Anugraha Bhashanam**

**6:30pm: హారతి/ Harati**

# Akhanda pranayama




**తే. 25.03.2021 ది. 3 AM నుండి తే. 31.03.2021 ది. 6 PM వరకు**

**All the devotees nearby are requested to participate in Akhanda pranayama. Distant devotees can do at their home mentioning yogam timings in groups.**

**See that round the clock japam continued**

**Om Tat Sat!**

**Sri Guruji**

**Sri Swamy Ramananda Yogajnana Ashramam**
**Kamannavalasa, A.P.**

ఓం శ్రీ సద్గురుభ్యోనమః

# బ్రహ్మర్షి సద్గురు శ్రీ శ్రీ శ్రీ స్వామి రామానంద పరమహంసల

# వారి 120 వ జన్మదిన మహోత్సవములు

**తే. 25.03.2021 ది. నుండి తే.31.03.2021 ది. వరకు**

అఖండ ప్రాణాయామము ఒక్క వారము:

25 తెల్లవారు జాము 3 నుండి 31 సాయంకాలం 6 మంగళహారతి వరకు.

31 st కార్యక్రమం:

5 AM నుండి 7AM సామూహిక యోగాభ్యాసము

8 AM పాదుక ఉత్సవం - గురు పూజ

9 AM అల్పాహారము

9:30 AM ఉపదేశం

10:30 AM అనుగ్రహ భాషనం

5 PM నుండి 6 PM సామూహిక యోగాభ్యాసము

6 PM మంగళ హారతి

# ముఖ్య గమనిక: Version 2

## శ్రీ గురూజీ వారు ప్రత్యేకంగా ప్రతి ఒక్క భక్తునికి తెలియచేయుచున్నారు.

ఈ రోజు అంటే: 27 వ తేదీ అఖండ జపంలో పాల్గొనేవారు దయచేసి మీ ఇళ్ళ వద్దనే ఉండి సాధన చేయండి. ఆశ్రమం కి వెళ్లరాదు. 31 వ తేదీ కార్యక్రమానికి, మరియు దారితీసే అన్ని రోజులకు ఇది వర్తిస్తుంది.

భక్తులు అందరు, మీరు ఎక్కడి నుండి వస్తున్నారనే దానితో సంబంధం లేకుండా, వైజాగ్, విజయనగరమ్, శ్రీకాకుళం మరియు అన్ని ఇతర ప్రదేశాలు మరియు మూలలు, సమీపం లేదా దూరం, సీనియర్లు లేదా జూనియర్లు, ప్రణాళిక ఉన్నా, ప్రణాళిక లేకున్నా ఆశ్రమం ప్రవేశించకూడదు. భవానీపురం, విజయవాడలో ఉన్న మన ఆశ్రమం కి సమీపంలోమరియు చుట్టూ పక్కన ఉళ్ళలో ఉన్న శిష్యులకు కూడా వర్తిస్తుంది.

అఖండ జపంలో పాల్గొనడానికి ఎవరూ ఆశ్రమంలో ఉండకూడదు. ప్రతి భక్తుడు తమ ఇళ్ల వద్ద అఖండ జపంలో కూర్చుని గ్రూప్ లో సూచించండి.

ఆశ్రమాన్ని సందర్శించడానికి ఎవరూ వ్యక్తిగతంగా రాకూడదు, తిరిగి నోటీసు కొరకు వేచి ఉండండి.

శ్రీ గురూజీ, శ్రీ స్వామి రామానంద యోగ జ్ఞాన అశ్రమం, కామన్నవలస

# యోగ జీవన తరంగిణి

March 2021 ISSUE 2 VOL 3

శ్రీ స్వామి రామానంద యోగా జ్ఞాన ఆశ్రమం, కమన్నవలస A.P. ఫోన్: 91 94926 19215


## మహిళా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక సంచిక

### జగన్మాతృకే నమో నమః

ఆపాద మస్తకం
కుసుమ కోమల లాలిత్యం
స్త్రీ మూర్తి శరీరం
ముగ్ధ మనోహర లావణ్యం !!

ఆమూలాగ్రం
అభినివేశ ఆవేశం
సుతార మానసం
పవిత్ర గీర్వాణ చైతన్యం !!

ఏకాంత సేవలో
స్వకాంతుడి మనసు గెలిచి
శుక్ల రేతస్సు పొంది
శోణీయమున చేర్చి
జీవాంకురము చేయు లోక పెద్ద !!

గర్భకోవెల లోన
దేహరచన చేసి
ప్రాణ వ్యానము నిలిపి
శ్వాస ప్రశ్వాస దెలిపి
జీవోద్భవమొనరించు ప్రసవ బ్రహ్మ!!

శ్రమైక లింగము
శ్రమైక ఋతు క్రమం
శ్రమైక గర్భధారణం
శ్రమైక ప్రసవ క్రియ
నిత్య కర్మలు చేయు నిరంతర కష్టయోగి !!



బిడ్డలాకలి తీర్చ
గొడ్డు చాకిరి జేసి
కడుపు మాడ్చుకుని
తనవారి కడుపు నింపి
త్యాగార్థమును దెలుపు నిలువెత్తు భగవద్గీత !!



స్త్రీ యన మంగళ రూపిణి
స్త్రీ యన రజో శక్తి, సిరి సంపదయున్
స్త్రీ యన సహన ధాత్రి
స్త్రీ యన పుత్రి, కళత్రి,
జనయిత్రి, కడకు పరాశక్తి !!

స్త్రీ యనెడు మూల సాక్షిని
స్త్రీ యని అనక
'అమ్మా' అని వేడి, అర్థించుమెపుడు
ఆర్తిగ మనుషా !!!

యతో యతో __

ఎచ్చట ఎచ్చట స్త్రీ మూర్తి పాద పద్మములు సంచరించునో...

తత స్తతో __

అచ్చట అచ్చట కైమోడ్చి, శిరస్సు వంచి, ప్రణమిల్లుము పురుషా !!!

(మహిళా దినోత్సవం సందర్భంగా ప్రపంచ స్త్రీమూర్తులందరికీ ఈ కృతి అంకితం)

__ వింజమూరు విజయకుమార్



# పవిత్రమైన హృదయం – సింధు/న్యూ జర్సీ

ఓం శ్రీ గురుభ్యోన్నమః

స్మరించేరు ప్రేమతో గురుదేవుని అనునిత్యం

ప్రయత్నంతో పాటించారు క్రమం తప్పని సత్యం

అంతరంలో నిలుపుకున్నారు అహం లేని అహింసావాదం

ఇహం-పరం ఆశించక పవిత్రమైన హృదయం

దైవ చింతనలో మధురంగా మిగిలిపోయే బ్రహ్మచర్యం

బాహ్యం దేహం శుద్ధమై లోన్ల భావం పరిశుద్ధమై

నియమం తప్పని నిత్య సంతోషం మీ సొంతమై

గుండె నిండిన నిగ్రహంతో యోగం కై తపనే తపస్సై

నిత్యాన్వేషణ అనునిత్య దైవ చింతనలే స్వాధ్యాయమై

సర్వశ్య శరణాగతి చేశారు రామానందుల ప్రియశిష్యులై

సద్గురునిగా కొనసాగించేరు జీవనం లోకోద్ధరణకై

కర్మ ఫలితం ఆశించని మనో నిశ్చయంతో మహా గురువై

సహనంతో సాధించారు యమ నియమాల ఫలితం అంతర్ముఖానంద స్వామీ వై

జై గురుదేవ

- సింధు/ New Jersey

# పాము బట్టే యోగి ఎవరే చందమామ – రాగమణి/Thathireddypalli

ఓం శ్రీ గురుభ్యోన్నమః

చందమామ చందమామ చందమామ

ఈ సంధి తెలిపే జ్ఞానులెవరే చందమామ

కాయమనే పుట్ట లోన చందమామ

పాము మయంగానే మెలుగుచుండు చందమామ

జంట నాథ స్వరములూదీ చందమామ

పామును పాదు పెకిలింపవలెనే చందమామ

తొమ్మిది వాకిండ్లు మూసి చందమామ

పామును నెమ్మదిగా పట్టవలనే చందమామ

దేహి దేహముల సందు చందమామ

పాము తెలియకుండా చుట్టుకున్నది చందమామ

అజప గాయత్రి చేత చందమామ

పాము అఖండ కళలతో వెలుగుచుండు చందమామ

రామ యను కట్టు గట్టి చందమామ

పామును ముక్తి చేత పట్టవలెను చందమామ

పాము బట్టే యోగి ఎవరే చందమామ

అతని పేరే సిద్ధ గురుడు చందమామ జై గురుదేవ

-రాగమణి - Thathireddypalli

## విశ్వం విష్ణుర్ వషట్కారః Behara Rukmini/Secunderabad

ఓం శ్రీ గురుభ్యోన్నమః

1.విశ్వము వ్యాప్తం చెందెను యోగ (యజ్ఞ )పురుషుని గా

2.తాను పరమాత్మయై సృజియించెను ప్రకృతిని గా

3.ప్రకృతిమాత పులకించెను నాలుగు వర్గాలుగా

4. శిలలు, వృక్షాలు, మృగాలు, మరియు మానవులుగా

5.పరమాత్ముడుసృజియించెను త్రిగుణాలను ధరతి లోన

6.సత్వ,రజో,తమోగుణములను నామ రూపాన

7.ఈ గుణత్రయ పాలించును లోకములను

8.ఈ మాయ కు మోహితుడై జీవుడు సంసార చక్రమున తిరుగును

9.గుణ రహితుడు పరమాత్ముడు గుణములను సృజియించె

10.పరమార్థము తెలుపుటకు గురువుల అనుగ్రహించె

11.గురువును తన రూపంలో ధరతి లోన పంపి

12.యోగాగ్ని రగిలింప యోగము నేర్పింప

13.త్రిగుణాలు అనేడి మలినాలనుయోగాగ్నిన దహింపమని

14.శుద్ధమైన ఆత్మ లోనే పరమాత్మ ఉండునని

15.ఈ భవ రోగము నుండి నిన్ను విడిపింప

16.యోగముతో జ్ఞాని వై ధరలోన తరింప

జై గురుదేవ

-Behara Rukmini/Secunderabad

# ఆశ్రమం ఫోటోలు/Ashramam photos




















## Akhanda Pranayamam Started today 3am IST - Ashram












HOLINESS SRI SWAMY RAMANANDA PARAMAHAMS
1902
MAHA SAMADHI



